

కేతినిలో కప్పతల్లి ఆడుతున్న గ్రామస్తులు

## వర్షాల కోసం పూజలు

చింతలమానేపల్లి, అక్టోబర్ 15 ః మండలంలోని కేతిని గ్రామంలో వర్షాలు పడాలని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రాణహిత నది నుంచి కప్పను తీసుకొచ్చి పోచమ్మ గుడిలో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో వాడవాడలో భాజాభజంత్రీలతో ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు బొంద్యాలు, జమ్మయ్య, సుధాకర్, కొండయ్య,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గాదేవి ప్రతిష్ఠాపన



దహెగాంలో దర్గా దేవిని ఊరేగింపుగా తీసుకు వస్తున్న భక్తులు

దహెగాం,అక్టోబర్15 : మండలంలోని పలు గ్రామాల్లో శరన్నవరాత్రుల్లో భాగంగా ఆదివారం దర్గాదేవి ప్రతిమలను ప్రతిష్ఠించారు. దహెగా,బీబ్రా,పీకలగుండం, లగ్గాం, తదితర గ్రామాల్లో దేవి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠించారు. తొమ్మిది రోజులు పాటు నవరాత్రి ఉత్సవాలు నిర్వహిచనున్నారు. అమ్మవారిని తొమ్మిది రోజులు పాటు రోజుకో అవతరంలో అలంకరించి పూజలు చేయనున్నారు.

## మహిళలు రాణించాలి

తిర్యాణి,అక్టోబర్ 15: వ్యవసాయ రంగంలో మహిళల సహకారం లేకుంటే సంపూర్ణత సాధించలేమని ఏవో తిరుమలేశ్వర్ అన్నారు.మండలంలోని పంగిడిమాధర రైతు వేదికలో ఆదివారం మహిళా కిసాన్ దివస్ 2023 కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం రంగంలో 70శాతం మంది మహిళా రైతులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని వ్యవసాయానికి స్థిరత్వంను తీసుకొచ్చారన్నారు. మహిళల సహకారం లేనిదే సంపూర్ణత సాధించలేమన్నారు. అన్నీ రంగాల్లో మహిళలు రాణించాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ఉత్తమ మహిళ రైతులను శాల్వలతో ఘనంగా సన్మాణించారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు ముత్తయ్య,ఆయా గ్రామాల్లోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మ్యానిఫెస్టోపై బీఆర్ఎస్ సంబురాలు

కాగజ్‌నగర్ , అక్టోబర్ 15 : కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టో సంతోషకరంగా ఉందని బాణా సంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, బీఆర్ఎస్ నాయకులు కీర్తి శ్రీను, మహేశ్, కౌన్సిలరు పాల్గొన్నారు.

● కౌటాల, అక్టోబర్ 15 : బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం ప్రకటించడంతో మండల కేంద్రంలోని కుమ్రం భీం చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. అన్ని పార్టీల కు దిమ్మ తిరిగేలా మ్యానిఫెస్టోను కేసీఆర్ ప్రకటించడంతో బీఆర్ఎస్ నాయకుల్లో కొత్త ఉత్సాహం రెకెత్తుతున్నదని ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి తాజా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప భారీ మెజార్టీతో విజయం సాధించి తెలంగాణలోని అసెంబ్లీలో నంబర్ వన్‌గా నిలవడం ఖాయమన్నారు. పక్క పార్టీలకు వణుకు పుట్టేలా కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో ఉన్నదని ఆయన తెలిపారు. ఈ సంబురాల్లో కౌటాల ఉపసర్పంచ్ తిరుపతి, కో–ఆప్షన్ సభ్యుడు అజ్మత్ అలీ, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు బ్రహ్మయ్య, బీఆర్ ఎస్ అధ్యక్షుడు వసంత్‌రావు, యూత్ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, డబ్బా బాపు, మధుకర్, రమేశ్, నయీం, ప్రకాశ్, ఆగయ్య, వెంకటేశ్, అంజన్న గౌడ్, సోల్ల బాపు, సోమయ్య, సాయి, ఆయా గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులున్నారు.

● దహెగాం,అక్టోబర్15: సీఎ కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టో ఆదివారం ప్రకటించడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రసాద్‌రాజు,రైతుబంధు మండల కన్వీనర్ కంభగౌని సంతోశ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో శేణులు పెద్దఎత్తున మండల కేంద్రానికి చేరుకొని బాణాసంచా కాల్చడంతో పాటు స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, నాయకులు మధుకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కౌటాల : కుమ్రం భీం చౌరస్తాలో పటాకులు పేల్చుతున్న బీఆర్ఎస్ నాయకులు

● పెంచికల్ పేట్, అక్టోబర్ 15 : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రతిపక్షాలకు మెదడు పని చేయని మేనిఫెస్టో అని బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చెడ్వాయిలో గ్రామ నాయకలు ఎమ్మెల్యే అభ్యర్థి బీ ఫాం తీసుకున్న సందర్భంగా గ్రామస్తులతో కలిసి పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, ఇస్మాయిల్, శ్రీనివాస్, మోహిన్,కార్యకర్తలు పాల్గొన్నారు.

● చింతలమానేపల్లి, అక్టోబర్ 15 : మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా మండల నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా కోనేరు కోనప్పకు ముఖ్యమంత్రి కేసీఆర్ బీఫాం అందజేయడంతో మండలంలోని బీఆర్ఎస్ నా యకులు, కార్యకర్తలు, కోనేరు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

● సిర్పూర్(టీ), అక్టోబర్ 15: సీఎం కేసిఆర్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రకటించి, సిర్పూర్(టీ) ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు బీఫాం అందజేయడంతో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండలకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో పటాకులు పేల్చి, స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిర్పూర్(టీ)లో మరోసారి ఎమ్మెల్యేగా కోనప్పను బంపర్ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు కీజర్, చీలపల్లి సర్పంచ్ యాదగిరి బ్రహ్మయ్య, ఉప సర్పంచ్ తోట మహేశ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● బెజ్జూర్, అక్టోబర్ 15: సీఎం కేసిఆర్ సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేరు కోనప్పకు బీ ఫాం అందిచడంతో పాటు కేసిఆర్ మ్యానిఫెస్టోను విడుదల చేయడంపై మండల బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకునాన్నారు. ఈ సందర్భంగా వారు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి పెట్టారు. వచ్చే ఎన్నికల్లో కోనేరు కోనప్పను అధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పంద్రం పుష్పత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సిడం సకారాం, సింగిల్‌విండో చైర్మన్ కుర్సింగ ఓంప్రకాశ్, నాయకుల దందెర ఇస్తారి, జావీద్ అలీఖాన్, వడ్డెపల్లి శ్రీనివాస్, తొర్రెం శంకర్, అంగారి శ్రీనివాస్, నైతం సత్తయ్య, రహ్మత్, తదితరులు పాల్గొన్నారు.



చింతలమానేపల్లిలో పటాకులు పేల్చి సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



పెంచికల్ పేట్: చెడ్వాయిలోపటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# పోలీసుల విస్తృత తనిఖీలు



సిర్పూర్(టీ): పెద్దబండ గ్రామం వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న కౌటల సీఐ సాధిక్ పాషా, సిబ్బంది

సిర్పూర్(టీ), అక్టోబర్ 15 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సీఐ సాధిక్ పాషా ఆధ్వర్యంలో కౌటల సర్కిల్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆదివారం మండలంలోని సిర్పూర్(టీ)–కాగజ్‌నగర్ ప్రధాన రహదారి పెద్దబండ గ్రామం వద్ద సీఐ సాధిక్ పాషా ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ప్రజలు రూ. 50వేల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్దమొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లే వారు తగిన ఆధారాలను చుపాలని పేర్కొన్నారు. లేకపోతే నగదు, బంగారం, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకోని, సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో రూ. 2లక్షల 83వేలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. వాహనాల తనిఖీల్లో కౌటల సర్కిల్ పరిధిలోని పోలీసులు పాల్గొన్నారు.

**● దహెగాంలో ఫ్లైయింగ్ స్కాడ్ తనిఖీలు**

దహెగాం,అక్టోబర్15: త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఫ్లైయింగ్ స్కాడ్ తనిఖీలు చేపట్టారు. గిరివెల్లి, ఖర్జీ,గెర్రె, చిన్నరాస్పల్లి, ఎడ్డుగూడ, గ్రామాల్లో రాజేశ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఎన్నికల నిబంధనల కు విరుద్ధంగా ఎవరైనా డబ్బులు కానీ ఇతర వస్తువులను గాని తరలిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు.



గిరివెల్లి లో వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఫ్లైయింగ్ స్కాడ్ బృందం

## బంబారాలో యూటర్న్ ఏర్పాటు

వాంకిడి,అక్టోబర్ 15: జాతీయ రహదారి 363 నూతన నిర్మాణపనులు చేపట్టడంతో మండలంలోని బంబారా గ్రామానికి వెళ్లడానికి యూటర్న్ లేకపోవడంతో ఆ గ్రామస్థులకు ఇబ్బందిగా మారింది. అలాగే రోడ్డు దాటే సమయంలో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరు గుతున్నాయని, స్థానిక సర్పంచ్ సయ్యాద్ అయూబ్ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆదివారం వాంకిడి సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో యూటర్న్ పనులను డీపీఎల్ కంపెనీ వారితో మాట్లాడి యూటర్న్ పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అలాగే బడి పిల్లలు రోడ్డు దాటేందుకు కాలినడక వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని సర్పంచ్ సయ్యాద్ అయూబ్ సీఐను కోరారు.